నూతన వధూవరులను ఆశీర్వదించిన హరీశ్‌రావు



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట కమాన్, ఫిబ్రవరి 16: సిద్దిపేట నియోజకవర్గంలో ఆదివారం పలు వివాహాలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు హాజరయ్యారు. చంద్లాపూర్‌లో జరిగిన విద్యార్థి విభాగం నాయకుడు రాచకొండ భిక్షపతి వివాహానికి, పెద్దకోడూరు ఫంక్షన్‌హాల్‌లో రాఘవాపూర్ యువ నాయకుడు క్రాంతి వివాహానికి, మెట్రో గార్డెన్‌లో చర్లఅంకిరెడ్డిపల్లి గ్రామ విద్యార్థి నాయకుడు వెంకటేశ్ వివాహానికి ఆయన హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి వెంట సిద్దిపేట, చిన్నకోడూరు, నంగునూరు మండలాల బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

సుదర్శన నారసింహ యాగంలో పాల్గొన్న హరీశ్‌రావు

సిద్దిపేట పట్టణానికి చెందిన వైద్యుడు కుమార్ నివాసంలో జరిగిన శ్రీ సుదర్శన నారసింహ యాగంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి పూజలు చేశారు.



ఆదివారం సిద్దిపేటలో జరిగిన నమస్తే తెలంగాణ సంపాదకులు తిగుళ్ల కృష్ణమూర్తి కుమారుడి వివాహానికి హాజరైన ప్రముఖ జర్నలిస్టులు అల్లం నారాయణ, కె.శ్రీనివాస్, అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ వీసీ ఘంటా చక్రపాణి, పలువురు ప్రముఖులు

సిద్దిపేట, ఫిబ్రవరి 16 : 'నమస్తే తెలంగాణ' దినపత్రిక సంపాదకులు తిగుల్ల కృష్ణమూర్తి కుమారుడి వివాహం ఆదివారం సిద్దిపేటలోని పోలీసు కన్వెన్షన్ హాల్‌లో వైభవంగా జరిగింది. వివాహానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాజ్యసభ సభ్యులు, నమస్తే తెలంగాణ ఎండీ దామోదర్‌రావు, వైస్ ప్రెసిడెంట్ చిరంజీవి నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, వాణిదేవి, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, బాల్క సుమన్, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, ప్రముఖ జర్నలిస్టులు అల్లం నారాయణ, కె.శ్రీనివాస్, అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ వీసీ ఘంటా చక్రపాణి, పారిశ్రామికవేత్త సీఎల్ రాజం, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మి, ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

ఎమ్మెల్యే ఆశీర్వాదం తీసుకున్న రాజిరెడ్డి

ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి దంపతుల ఆశీర్వాదం తీసుకుంటున్న రాజిరెడ్డి

రాయపోల్, ఫిబ్రవరి 16: బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు, మండల కేంద్రానికి చెందిన హన్మాండ్ల రాజిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా అదివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి దంపతుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి రాజిరెడ్డిని శాలువాతో సన్మానించి స్వీట్లు అందజేశారు. కార్యక్రమంలో రాయపోల్ మాజీ సర్పంచ్ మౌనిక, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరశర్మ, మాజీ జడ్పీటీసీ యాదగిరి, జిల్లా యువజన నాయకులు దయాకర్, మురళీ గౌడ్, నాయకుడు మహేశ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ

మోహన్‌రావును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

రాయపోల్, ఫిబ్రవరి 16: బీఆర్ఎస్ ఉమ్మడి దౌల్తాబాద్ మండల సీనియర్ నాయకుడు, దొమ్మాట మాజీ సర్పంచ్ గన్నమనేని మోహన్‌రావును దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. మోహన్‌రావుకు ధైర్యంగా ఉండమని చెబుతూ ఆపదలో అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. అయన వెంట ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బీఆర్ఎస్ దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు రహీముద్దీన్, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు నర్ర రాజేందర్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ

వెంకట్‌రెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), ఫిబ్రవరి 16 : అక్బర్‌పేట-భూంపల్లి మండలం వీరారెడ్డిపల్లికి చెందిన బీఆర్ఎస్ మిరుదొడ్డి మండల మాజీ అధ్యక్షుడు, వీరారెడ్డిపల్లి-జంగపల్లి బండ మల్లన్న ఆలయ చైర్మన్ లింగాల వెంకట్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్నాడు. ఆదివారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి లింగాల వెంకట్‌రెడ్డిని పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సోలిపేట సతీశ్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యనారాయణ, నాయకులు జెన్నారెడ్డి, కృష్ణారెడ్డి, లింగం, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ ప్రదర్శన కనబర్చాలి

సిద్దిపేట కమాన్, ఫిబ్రవరి 16: తైక్వాండో ఉత్తమ ప్రదర్శన కనబర్చాలని తెలంగాణ తైక్వాండో అసోసియేషన్, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ట్రెజరర్ సతీశ్‌గౌడ్ అన్నారు. ఆదివారం సిద్దిపేట ఐఎంఏ హాల్‌లో జిల్లా తైక్వాండో అసోసియేషన్ వారు నిర్వహించిన తైక్వాండో కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్‌లో 120 మంది విద్యార్థులు పాల్గొనగా.. ఉత్తమ ప్రతిభ కనబర్చి గెలుపొందిన తైక్వాండో విద్యార్థులు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బెల్ట్‌లు అందుకున్నట్లు ఆర్గనైజర్, తైక్వాండో జిల్లా కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్ తెలిపారు. సిద్దిపేట రూరల్ సీఐ శ్రీనివాసులు, వంగా దేవేందర్‌రెడ్డి, బెల్ట్ ఎగ్జామినర్‌గా మాస్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

తైక్వాండోలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

హుస్నాబాద్ జేఏసీ సమావేశం

జేఏసీ సమావేశంలో పాల్గొన్న నాయకులు

హుస్నాబాద్‌టౌన్, ఫిబ్రవరి 16: హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ సమావేశం ఆదివారం స్థానిక రిటైర్డు ఉద్యోగుల భవనంలో జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వానికి జేఏసీ పూర్తిమద్దతు ఇస్తున్నదని నాయకులు అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు పనిచేయాలని కోరారు. సమావేశంలో జేఏసీ నియోజకవర్గ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి, కోఆర్డినేటర్లు మేకల వీరన్నయాదవ్, డ్యాగల సారయ్య, నాయకులు చెప్యాల ప్రకాశ్, ఇల్లందుల లక్ష్మణ్‌గౌడ్, గంపల శ్రీనివాస్, ఎదులాపురం తిరుపతి, నాంపల్లి సమ్మయ్య, ఉప్పుల కుమారస్వామి పాల్గొన్నారు.

సీపీఎస్ పెన్షన్ విధానం రద్దుకు కృషి

హుస్నాబాద్, ఫిబ్రవరి 16: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేసేందుకు తమ సంఘం అన్ని విధాలా కృషి చేస్తున్నదని సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణకుమార్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్‌లో కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులను కలిసి మొదటి ప్రాధాన్యతా ఓటును కొమురయ్యకే వేయాలని కోరారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్, రాజన్నసిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు యాద రవి, ఉపాధ్యాయులు లక్కిరెడ్డి వీరారెడ్డి, పేరాల శ్రీనివాస్, పోగుల విజయ్ పాల్గొన్నారు.

చేర్యాల: కొమురవెల్లి మల్లన్నను కుటుంబ సభ్యులతో దర్శించుకున్న ఎమ్మెల్యే పద్మారావు

మల్లన్న దర్శనం.. పులకించిన భక్తజనం

గంగరేగు చెట్టు ఆవరణలో భక్తుల సందడి

స్వామివారి ఆలయానికి వెండి ఆభరణాలు అందజేస్తున్న జైపాల్‌శ్రీవిద్య దంపతులు

చేర్యాల, ఫిబ్రవరి 16: కొమురవల్లి మల్లికార్జునస్వామి క్షేత్రం ఆదివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఐదో వారానికి కరీంనగర్, మెదక్, వరంగల్ తదితర ఉమ్మడి జిల్లాల నుంచి 40వేల మందికి పైగా భక్తులు మల్లన్న క్షేత్రానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. మల్లన్న స్వామి... మమ్మేలు స్వామి అని భక్తులు చేసిన నినాదాలతో స్వామివారి ఆలయం మార్మోగింది. భక్తులు కోనేటిలో పవిత్ర స్నానా లు ఆచరించి క్యూ ద్వారా స్వామి వారి ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నా రు. భక్తులు అర్చనలు, అభిషేకాలు నిర్వ హిం చారు. భక్తుల వసతి కోసం ఈవో రామాంజనేయులు, ఆలయ పాలక మండలి సభ్యులు, ఏఈవో శ్రీనివాస్, ఆలయ ప్రధానార్చకుడు మల్లికార్జున్, సూపరింటెండెంట్లు శ్రీరాములు, సురేందర్‌రెడ్డి, ఒగ్గు పూజారులు, సిబ్బంది విధులు నిర్వర్తించారు. హుస్నాబాద్ ఏసీపీ సతీశ్ ఆధ్వర్యంలో చేర్యాల సీఐ శ్రీను, కొమురవెల్లి ఎస్సై రాజు నేతృత్వంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

వెండి ఆభరణాలు అందజేత

కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయానికి ఎప్టిమో ప్రాజెక్ట్స్ అధినేత కె.జైపాల్ శ్రీవిద్య దంపతులు 14కిలోల వెండి ఆభరణాలను ఆదివారం విరాళంగా అందజేశారు. విఘ్నేశ్వరస్వామి, మునీశ్వరస్వామి, సంగమేశ్వరస్వామి విగ్రహాలకు వెండి తొడుగులు తయారు చేయించి అందించడంతో ఆలయవర్గాలు సంతోషం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా జైపాల్‌శ్రీవిద్య దంపతులు వారి కుటుంబ సభ్యులతో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఈవో కె.రామాంజనేయులు, ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్, పాలక మండలి సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్, ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, ఉపప్రధానార్చకుడు సాంబయ్య, ముఖ్య అర్చకులు మల్లికార్జున్, మనోహర్, ఎస్సై రాజు, అశోక్, స్వర్ణలత ఉన్నారు.

కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ప్రార్థనలు

గ్యారాషాహిద్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి, ముస్లిం పెద్దలు

గజ్వేల్, ఫిబ్రవరి 16: రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని గ్యారాషాహిద్ దర్గాలో ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్‌కు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలకు మరింత సేవ చేసేలా ఆ భగవంతుడు దీవించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జాఫర్‌ఖాన్, విరాసత్‌అలీ, జకీ యోద్దీన్, నవీజ్‌మీరా, గుంటుక రాజు, రియాజ్, అత్తెల్లి శ్రీనివాస్, వాజిద్, మోసిన్, అజీజ్, అల్తాఫ్, పర్వేజ్ పాల్గొన్నారు.

సేవాలాల్ చూపిన మార్గంలో నడుచుకోవాలి

భోగ్ బండార్‌లో పాల్గొన్న గిరిజన నాయకులు

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి16: బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని గిరిజన విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లకావత్ దేవేందర్‌నాయక్ అన్నారు. ఆదివారం ధూళిమిట్ట మండలంలోని బెక్కల్ శివాలితండాలో సేవాలాల్ లెజెండ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిలో భాగంగా భోగ్‌బండార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తండా పెద్ద లకావత్ హరిలాల్‌నాయక్, బీక్యానాయక్, కిషన్, రూప్లా, రాజు, లక్ష్మణ్, రెడ్యానాయక్, బాలాజీ, నాగరాజ్ పాల్గొన్నారు.

అంబేద్కర్ వర్సిటీతో చేరువైన దూరవిద్య

మాట్లాడుతున్న ఎల్‌వీకేరెడ్డి

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 16: దూరవిద్యను చేరువ చేర్చిన ఘనత అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకే దక్కిందని ఆయూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎల్‌వీకేరెడ్డి అన్నారు. సిద్దిపేట ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌ను ఆదివారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అపార్ నమోదులో దేశంలో మిగతా యూనివర్సిటీలతో పోల్చితే అంబేద్కర్ యూనివర్సిటీ మాత్రమే ముందుందన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత కౌన్సిలర్‌పై ఉందన్నారు. భవిష్యత్‌లో స్టడీ సెంటర్లు నిర్వహించే సెమినార్లకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అంతకుముందు కౌన్సిలర్లు,విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలు చెప్పారు. కార్యక్రమంలో స్టూడెంట్ సర్వీస్ బ్రాంచ్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు కళాశాల రీజినల్ కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రద్ధానందం, సిబ్బంది ఎల్లం, రాజు, కౌన్సిలర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

రెండు కార్లు ఢీ: ఒకరి మృతి

గజ్వేల్, ఫిబ్రవరి 16: రెండు కార్లు ఢీకొని ఒకరు మృతిచెందిన ఘటన మండలంలోని బయ్యారం చౌరస్తాలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. సీఐ సైదా తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొల్గూర్ గ్రామానికి చెందిన వెంకటేశ్ కుమారుడి బర్త్‌డే ఉండడంతో అతడి ఇంటికి బంధువులు వచ్చారు. రాత్రి బర్త్‌డే కోసం గజ్వేల్‌లో కేక్ తీసుకురావడానికి కామారెడ్డి జిల్లా గొట్టిముక్కలకు చెందిన వెంకటేశ్, జగదేవ్‌పూర్ మండలం గొల్లపల్లికి చెందిన నాని, వర్గల్ మండలం అంబర్‌పేటకు చెందిన సాయిగౌడ్ కలిసి కారులో గజ్వేల్‌కు వెళ్తుండగా బయ్యారం చౌరస్తాలో ఎదురుగా వస్తున్న మరో కారును ఢీకొట్టారు. దీంతో గొట్టిముక్కలకు చెందిన వెంకటేశ్ (25)మృతి చెందగా అందులో ఉన్న ముగ్గురికి గాయాలయ్యాయి. అదేవిధంగా ఎదురుగా వస్తున్న కారులో ఉన్న కేశాన్‌పల్లికి చెందిన సాయికి తీవ్రగాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న 108 సిబ్బంది అక్కడికి చేరుకొని గాయాలైన వారిని చికిత్స కోసం గజ్వేల్ దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఈతవనం కాల్చివేత

అహ్మదీపూర్‌లో కాలిన ఈత చెట్లు

గజ్వేల్, ఫిబ్రవరి 16: మండలంలోని అహ్మదీపూర్‌లో గుర్తు తెలియని వ్యక్తులు ఈత చెట్లను దగ్ధం చేశారని గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు నర్సాగౌడ్ తెలిపారు. సుమారు 60 మొక్కలు కాలిపోయాయని, దీంతో ఉపాధిపై దెబ్బపడిందన్నారు. చెట్లను కాల్చిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్, సీఐలను ఆయన కోరారు.

ఆర్థిక సాయం అందజేత

ఆర్థికసాయం అందజేస్తున్న అనంతుల ప్రశాంత్

కొండపాక, ఫిబ్రవరి 16: మండల కేంద్రానికి చెందిన అంబటి శాంతమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న భారత జాగృతి సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల ప్రశాంత్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు.

ఆగిఉన్న డీసీఎంను ఢీకొన్న కారు

- ఒకరి మృతి, నలుగురికి తీవ్రగాయాలు

కొండపాక శివారులో ఆగి ఉన్న డీసీఎంను ఢీకొట్టిన కారు

కొండపాక (కుకునూర్‌పల్లి) ఫిబ్రవరి 16: రోడ్డు పక్కన ఆగి ఉన్న డీసీఎంను వెనుక నుంచి కారు ఢీకొట్టిన ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన ఆదివారం కొండపాక మండల శివారులోని కొమురవెల్లి కమాన్ సమీపంలో రాజీవ్ రహదారిపై చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్‌లోని జగద్గిరిగుట్టకు చెందిన చండే సురేశ్, చండే బీమయ్య, చండే మమత (అత్త), చండే మమత (కోడలు) జగద్గిరిగుట్ట నుంచి సిర్పూర్ కాగజ్‌నగర్‌కు కారులో ఆదివారం ఉదయం బయలుదేరారు. ఈ క్రమంలోనే మార్గమధ్యలో కొమురవెల్లి కమాన్ వద్ద రాజీవ్ రహదారిపైన ఆగి ఉన్న డీసీఎంను కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న చండే సురేశ్ తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందగా మిగతా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న కొండపాక 108 సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలట్ శ్రీనివాస్ ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులకు ప్రథమ చికిత్స చేసిన అనంతరం సిద్దిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన లక్ష్మయ్య, మమత పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

నేడు బెక్కల్‌లో రామలింగేశ్వరస్వామి కల్యాణం

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి16: ధూళిమిట్ట మండలంలోని బెక్కల్ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు రామలింగేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఆలయ పాలక మండలి అన్ని ఏర్పాట్లు చేసింది. కల్యాణోత్సవం అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. కల్యాణోత్సవానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ చొప్పరి మల్లేశం, డైరెక్టర్ ఇమ్మడి శోభాపురుషోత్తంరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు సిద్ధాపురం శివప్ప తెలిపారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న ఎస్‌హెచ్‌ఎం పూర్వవిద్యార్థులు

రాయపోల్, ఫిబ్రవరి 16: స్నేహితుడి కుటుంబానికి మిత్రులు చేయూతనందించి ఆదర్శంగా నిలిచారు. దౌల్తాబాద్ మండలం సూరంపల్లికి చెందిన ప్రభాకర్ సిద్దిపేటలోని స్టూడెంట్ మేనేజ్‌మెంట్ హాస్టల్‌లో ఉంటూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసించాడు. గజ్వేల్ ప్రభుత్వ దవాఖానలో ప్రైవేట్‌గా ఉద్యోగం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇటీవల అతడు గుండెపోటుతో మృతిచెందాడు. అతడితో కలిసి చదువుకున్న మిత్రులు అండగా ఉండాలని నిర్ణయించారు. ఎస్‌హెచ్‌ఎం వాట్సాప్ ద్వారా సమాచారం అందుకొని రూ.30 వేలు సేకరించి అదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌హెచ్‌ఎం పూర్వ విద్యార్థులు సదానందం, బాబు, రమేశ్, దశరథ్ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి

ములుగు, ఫిబ్రవరి 16: ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతిచెందిన ఘటన మండలంలోని మామిడ్యాల్‌లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బొమ్మ యాదగిరి (55) వ్యవసాయ పనులు చేసేందుకు మండలంలోని తునకిబొల్లారంలోని తన పొలంలో ఆదివారం వ్యవసాయ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు బావిలోపడి మృతిచెందాడు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం గజ్వేల్ మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు.

మున్సిపల్‌లో ప్రజాపాలన సేవా కేంద్రం

హుస్నాబాద్‌టౌన్, ఫిబ్రవరి 16: హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం ప్రజాపాలన సేవాకేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కులగణన సర్వేలో పాలుపంచుకోని వారి కోసం ఈ సేవా కేంద్రం ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్ తెలిపారు. రోజూ ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ సేవాకేంద్రం పనిచేస్తుందని, సర్వేలో పాల్గొననివారు ఇందులో తమ వివరాలు నమోదు చేయించుకోవాలని వివరించారు. ఆన్‌లైన్‌లో సైతం వివరాలు నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పూసల సంఘం మండల అధ్యక్షుడిగా అజయ్

హుస్నాబాద్‌టౌన్, ఫిబ్రవరి 16: హుస్నాబాద్ మండల పూసల సంఘం ఎన్నికలు ఆదివారం హుస్నాబాద్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష పదవి కోసం గుంటిపల్లి అజయ్, పొదిల కుమారస్వామి పోటీపడ్డారు. ఈ ఎన్నికల్లో 61 ఓట్లకు 60పోల్‌కాగా గుంటిపల్లి అజయ్‌కు 36 ఓట్లురాగా, కుమారస్వామికి 23 ఓట్లు రాగా ఒక ఓటు చెల్లలేదు. దీంతో 13 ఓట్ల మెజార్టీతో అజయ్ గెలుపొందినట్లు సంఘం ఎన్నికల నిర్వాహకులు ముద్రకోల పరమేశ్వర్, పన్నీరు భాస్కర్, పొదిల రవీందర్ తెలిపారు. పూసల సంఘం మండల శాఖ అధ్యక్షుడిగా తనను ఎన్నుకున్నందుకు సంఘం సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ, సంఘం అభివృద్ధికి నిరంతరం పాటుపడుతానని అజయ్ చెప్పారు.

ముస్త్యాలలో చోరీ

చేర్యాల, ఫిబ్రవరి 16: మండలంలోని ముస్త్యాలలో తాళం వేసి ఉన్న ఇండ్లల్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన కేసిరెడ్డి బాల్‌రెడ్డి ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న తన కుమారుడి వద్దకు వెళ్లడంతో చోరీ జరిగింది. బొలుగం లక్ష్మి హైదరాబాద్‌లో ఉన్న కొడుకు ఇంటికి వెళ్లగా ఆమె ఇంట్లో సైతం చోరీ జరిగింది. కేసీరెడ్డి బాల్‌రెడ్డి ఇంట్లో అరతులం బంగారం, రూ. 10వేల నగదు ఎత్తుకుపోయారు. బొలుగం లక్ష్మి ఇంట్లో చోరీ చేసేందుకు ఇంట్లో ఉన్న వస్తువులను దొంగలు చిందరవందర చేశారు కానీ ఎలాంటి వస్తువులు పోలేదని గ్రామస్తులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు.

మద్యం తాగి వాహనాలు నడుపొద్దు

రాయపోల్, ఫిబ్రవరి 16: మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని దౌల్తాబాద్ ఎస్సై ప్రేమ్‌దీప్ అన్నారు.అదివారం దౌల్తాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయన వాహనాలు తనిఖీ చేశారు. ఉప్పర్‌పల్లి వద్ద వాహనాలు తనిఖీ చేయగా మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జరిమానాలు విధించారు. ప్రతిఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఆయన సూచించారు.

వైద్య శిబిరానికి స్పందన

హుస్నాబాద్